క్లుప్తంగా

నియామకం..

ఎన్ఎస్‌యూఐ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా సందీప్‌గౌడ్..


సందీప్‌గౌడ్

సత్తుపల్లిటౌన్: ఎన్ఎస్‌యూఐ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా అర్వపల్లి సందీప్‌గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బాల్మూరి వెంకటనర్సింగరావు ఉత్తర్వ్యులు జారీ చేశారు. ఈ నియామకం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు బాల్మూరి వెంకటనర్సింగరావుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్ఎస్‌యూఐ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

ముదిగొండ: ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఏఆర్ ఏసీపీ నర్సయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌లోని సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఆవరణ, పరిసరాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు.

రాగిజావ పంపిణీ

మధిర/ఎర్రుపాలెం/కల్లూరు: మధిర సీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం మధిర మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ కోనా ధనికుమార్ రాగిజావ పంపిణీ చేశారు. అదే విధంగా ఎర్రుపలెంలోని మామునూరు, ఎర్రుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో సర్పంచ్‌లు మోహన్‌రావు, అప్పారావు చేతుల మీదుగా విద్యార్థులకు రాగిజావ అందించారు. కల్లూరు ప్రాథమిక పాఠశాల, బాలికోన్నత పాఠశాలల్లో రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జగదీష్, బి.మురళి మోహన్‌రావు, వనదుర్గ, కృష్ణయ్య, డాక్టర్ ప్రభు దయాళ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

చింతకాని: రహదారికి మరమ్మతులు చేపట్టాలని బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు కొండా గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నాగులవంచ గ్రామంలో ఖమ్మం–బోనకల్ ప్రధాన రహదారిపై బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వరరావు, రమేష్, స్వర్ణకుమార్, సురేష్, ప్రధాన కార్యదర్శి వెంకన్న, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ

చింతకాని: మణిపూర్‌లో ఘటనపై మండలంలోని మత్కేపల్లిలో బైబిలు మిషన్ ఆధ్వర్యంలో క్రైస్తవులు గురువారం శాంతి ర్యాలీని నిర్వహించారు. ప్రార్థనలు చేసి గ్రామంలోని పురవీధుల్లో తిరిగారు. కార్యక్రమంలో రెవరెండ్ మైదాసు విజయరత్నం, మహిమకుమార్, క్రైస్తవ సంఘపెద్దలు సజీవరావు, సువర్ణరాజు, కొర్నేలి, సమాధానం, రాజారావు, యాకోబు, మహిమరాజు, మనోహర్, ఝెహోషువా, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ముదిగొండ/కల్లూరు/ఎర్రుపాలెం: యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చిరుమర్రి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె నాజర్ పతాకావిష్కరణ చేశారు. అదే విధంగా కల్లూరులోని కళలీవాడ పాఠశాలలో సీనియర్ నాయకుడు రవి, ఎర్రుపాలెంలోని మీనవోలులోని జెడ్పీ పాఠశాలలో.. ఉద్యమ పతాకాన్ని సంఘం సీనియర్ నాయకుడు రాజారావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సురేష్, వాసం రాంబాబు, కోటేశ్వరరావు, వెంకటస్వామి, రవి, టీఎస్ యూటీఎఫ్ కల్లూరు మండల ఇన్‌చార్జ్ సతీష్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, మండల కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగరాజు, కోటేశ్వరరావు, హెచ్ఎం సబిరా బేగం పాల్గొన్నారు.

పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరించాలి

కల్లూరు: అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రివర్ణ రంగులతో కూడిన జాతీయ జెండాలను ఆవిష్కరించాలని పీఆర్‌టీయూ నాయకులు తెలి పారు. దీనికి విరుద్ధంగా కొన్ని ఉపాధ్యాయ సంఘాలు వారి సంఘానికి సంబంధించిన జెండాలను ఆవిష్కరిస్తున్నారని తెలిపారు. కల్లూరు కలాలీవాడ ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశా లో యూటీఎఫ్ జెండా ఆవిష్కరించడాన్ని తీవ్రంగా ఖండించి.. ఉన్నతాధికారులకు ఫిర్యా దు చేశారు. పీఆర్‌టీయూ కల్లూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్‌సాహెబ్, సంఘ బాధ్యులు పఠాన్ రహీం, శ్రీనివాసరావు, కృష్ణార్జునరావు, మధు, మౌలాని, కృష్ణయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, బాలాజీ నాయక్, రాములు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చింతకాని: రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గోవిందరావు అన్నారు. గురువారం మండలంలోని కొదుమూరు, రాఘవాపురం గ్రామాల్లో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతు సంఘం జిల్లా కోశాధికారి రవి, నాయకులు బాలాజీ, మహేష్, అనీల్, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఫైలేరియా నిర్మూలన అందరి బాధ్యత


మధిర: అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మధిర/సత్తుపల్లిటౌన్/తల్లాడ: ఫైలేరియా(బోదవ్యాధి) ను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఉచితంగా అందించే మందులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి వెంకటేష్ అన్నారు. గురువారం మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లోని వారికి ఉచితంగా మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం మర్లపాడు హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా సత్తుపల్లి పట్టణంలోని 6వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలారాణి, గంగారం పీహెచ్‌సీలో ఎంపీపీ దొడ్డా హైమావతి, డాక్టర్ ఆర్.అవినాష్‌లు మందుల పంపిణీని ప్రారంభించారు. తల్లాడ హైస్కూల్ విద్యార్థులకు ఎంపీపీ శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి రత్న మనోహర్‌లు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నర్సింహారావు, అన్నమ్మ, గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, సీహెచ్‌ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోజా, రత్నకుమారి, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల 'పల్లె నిద్ర'


కారేపల్లి: రోట్టమాకురేవులో ఆదివాసీలతో సహపంక్తి భోజనాలు చేస్తున్న బొర్రా రాజశేఖర్

సత్తుపల్లి/కారేపల్లి: సత్తుపల్లి మండలంలోని యాతాలకుంట గ్రామంలో.. జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, చెరుకుపల్లి పంచాయతీలోని తుమ్మలనగర్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్.. అదే విధంగా కారేపల్లిలోని రొట్టమాకురేవు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు బొర్రా రాజశేఖర్ ఆదివాసీ గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అక్కడే పల్లెనిద్ర చేశారు. సమస్యలపై ఆరాతీశారు. అంతకు ముందు కొమరం భీం చిత్రపటానికి నివాళులర్పించి ఆదివాసీ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలల్లో సర్పంచ్ మోహన్‌రావు, ఉపసర్పంచ్ రాంప్రసాద్, శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, ధనుంజయ్, మధుసూదన్‌రెడ్డి, వీరభద్రం, లక్ష్మీ, ప్రభాకర్, లింగయ్య, రాజులు, కృష్ణయ్య, నాగేందర్, చారి, ఐ.కృష్ణ, బాజీ, యాకోబ్, ఏడుకొండలు, రంగయ్య, కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, అజ్మీరా నరేష్, షేక్ సైదులు, అజ్మీరా హేమ్లా, బొర్రా స్వామి, మద్దెబోయిన మల్లేష్, ఇప్ప రమేష్, ఈసం వీరస్వామి, కుర్రా శ్రీను, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ పదాన్ని విచ్ఛిన్నం చేసేందుకే..

కారేపల్లి: ఆదివాసీ పదాన్ని విచ్ఛిన్నం చేసేందుకే కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు అన్నారు. గురువారం కారేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ కాంగ్రెస్ కమిటీల్లో లంబాడాలను ఎన్నుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే లంబాడాలను తొలగించి.. ఆదివాసీలను నియమించాలని లేని యెడల ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆదివాసీ చైర్మన్‌గా ఉన్న బెల్లయ్య నాయక్‌ను తొలగించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పూనెం శివరామ్, ఈసం భాస్కర్, చీమల శ్రీనివాస్, జబ్బా శివ, ఆలెం రాజేష్, అన్వేష్, సీతారాములు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి

మధిర: గ్రామీణ ప్రాంతాల్లో సన్న, చిన్న కారు రైతులు తక్కువ పెట్టుబడితో పాడి పరిశ్రమను ఏర్పాటు చేసి ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని కృష్ణాపురం, రాయపట్నం గ్రామాల సర్పంచులు బుర్రి సునీత, నంద్రు సుశీల తెలిపారు. ఆ గ్రామాల్లో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మహమ్మద్ రఫీ, లక్ష్మణరావు, కొండలరావు, రమేష్, భాస్కర్, లక్ష్మి, సాయి చంద్రిక, జాన్ బి, కరీమున్, వెంకటేశ్వర్లు గోపాలమిత్రలు పాల్గొన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో గురువారం మైనార్టీ కార్పొరేషన్ రుణాలకై లబ్ధిదారులను ఎంపిక చేశారు. దీనికి 285 మంది దరఖాస్తు చేయగా.. 6యూనిట్లకు లబ్ధిదారులను ఎంపీడీఓ శ్రీనివాసరావు ఎంపిక చేశారు. వారికి నేరుగా రూ.లక్ష అకౌంట్లో జమచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, సూపరింటెండెంట్ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మస్తాన్‌వలీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణే ఏఐటీయూసీ లక్ష్యం

సత్తుపల్లిరూరల్: కార్మిక వర్గ హక్కుల పరిరక్షణే ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లక్ష్యమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు కార్యదర్శి మిర్యాల రంగయ్య తెలిపారు. గురువారం సత్తుపల్లిలోని దారా భీమయ్య అధ్యక్షతన సింగరేణి వర్కర్స్ యూనియన్ జేవీఆర్ ఓసీ ఫిట్ మహాసభ నిర్వహించారు. అనంతరం అనంతరం జేవీఆర్ ఓసీ నూతన కమిటీ కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగడా నర్సింహారావు, అసిస్టెంట్ సెక్రటరీగా బి.శేఖర్, వెంకటేశ్వర్లు, ఏరియా ఇన్‌చార్జ్‌గా రామ్మోహన్, సి–రిలే ఇన్‌చార్జ్‌గా ప్రశాంత్, బి–రిలే ఇన్‌చార్జ్‌గా వెంకటేశ్వర్లు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్‌గా సూర్యప్రకాష్, సుధాకర్, వెంకటేశ్వర్లు, మోహన్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి దండు ఆదినారాయణ, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దృష్టి సారించాలి

బోనకల్: విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడడంపై దృష్టి సారించాలని ప్రముఖ కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ కేవీ నారాయణ అన్నారు. గురువారం మండలంలోని గోవిందాపురం(ఎల్) ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివనరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా..

మధిర: ప్రజలందరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్ట్ ఇన్‌స్పెక్టర్ వి.బాజీబాబు అన్నారు. గురువారం మధిర పట్టణంలో ద్విచక్రవాహనాలపై ర్యాలీగా తిరుగుతూ నినాదాలు చేశారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రూ.25లకు జాతీయ జెండాలను విక్రయించడం జరుగుతుందన్నారు. ముందుగా ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ జెండాను అందించారు. కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ బాబు సాహెబ్, మెయిల్ ఓవర్సీస్ ఉదయ నవీన్, ఆదినారాయణ, బీపీఎంలు, ఏబీపీఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను వినియోగించుకోవాలి

ముదిగొండ: ముదిగొండ మండలానికి కేటాయించిన 108, 104 వాహనాలను ఎంపీపీ హరిప్రసాద్, జెడ్పీటీసీ దుర్గలు ప్రారంభించారు. ముదిగొండ, వల్లబి పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల ప్రజలు వాహనాలను అత్యవసర సమయాల్లో వినియోగించుకోవాలని కోరారు.

ఈ వాకార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, వైస్ ఎంపీపీ దామోదర్, ముదిగొండ, వల్లబి వైద్యాధికారులు అరుణాదేవి, ధర్మేందర్, సీహెచ్‌ఓ దుర్గా మల్లేశ్వరి, పైలెట్ రామకృష్ణ పాల్గొన్నారు.

అరుణాచల గిరిప్రదర్శనకు ప్రత్యేక బస్సు

కల్లూరు: తమిళనాడులోని అరుణాచలం గిరిప్రదర్శనకు వెళ్లే భక్తుల కోసం సత్తుపల్లి డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు కల్లూరు విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు తెలిపారు. ఈ మేరకు కల్లూరులో గురువారం కల్లూరు సాయిరాం ధాన్య మందిరంలో కరపత్రాలు పంపిణీ చేసి వివరాలు వెల్లడించారు. ఈ నెల 29న సత్తుపల్లిలో సాయంత్రం 7గంటలకు ఈ బస్సు మొదలవుతుందని, కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాలతో పాటు అరుణాచలం దర్శనం తర్వాత శ్రీపురంలోని గోల్డెన్ టెంపుల్ మీదుగా సత్తుపల్లి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి బలరాంతో పాటు బావాజి, మురళి, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

భూమిపూజ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పట్టణ శివారులోని శ్రీజ్ఞాన సరస్వతిదేవి ఆలయం ఎదురుగా శ్రీప్రసన్న గణపతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 21వ శ్రీగణేష్ నవరాత్రి ఉత్సవాలకు గురువారం తూర్పు గోదావరిజిల్లాకు చెందిన బ్రహ్మశ్రీ యలమంచలి కృష్ణమూర్తి శివాచార్య తన బృందంతో భూమిపూజ నిర్వహించారు. అదేవిధంగా వాస్తుపూజా హోమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమామహేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ సాంబశివరావు, రాంబాబురెడ్డి, శ్రీనివాసరావు, ఏకాదశిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూతోనే సమస్యల పరిష్కారం

సత్తుపల్లి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్టీయూ టీఎస్‌తోనే సాధ్యమని యూనియన్ అధికార మాసపత్రిక బాధ్యుడు చిత్తలూరి ప్రసాద్ తెలిపారు. సంఘం సభ్యత్వ నమోదులో భాగంగా పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో గురువారం ఆయన మాట్లాడారు. పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పి.చెన్నకేశవరెడ్డితో పాటు వేము రత్నాకర్, సంబోజు మధుసూదనాచారి, మైనార్టీ గురుకులం ప్రిన్సిపాల్ వెంకటరామయ్య పాల్గొన్నారు.

పంటల బీమా పథకం అమలు చేయాలి

కొణిజర్ల: అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గడప గడపకు రైతు సంఘం కార్యక్రమంలో భాగంగా గురువారం కొణిజర్ల బీసీ కాలనీలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, వెంకయ్య, సోమయ్య, రామారావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ పానెం రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ వీరన్న ఆధ్వర్యంలో రెడ్‌రిబ్బన్‌క్లబ్, ఎన్ఎస్ఎస్, జంతుశాస్త్ర విభాగాల ఆధ్వార్యాన ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఐవీ సంక్రమణ మార్గాలను, టోల్‌ఫ్రీ నంబర్ 1097 ఉపయోగంపై వివరించారు. కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ శ్రీనివాస్, అధ్యాపకులు బంగారి, రవికుమార్, ప్రభావతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

వైరా: మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన నిరుపేద మహిళ సారమ్మకు వైరా లీలాసుందరయ్య నగర్‌కు చెందిన సత్యనారాయణ, స్వరూపరాణి దంపతులు గురువారం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మోహన్‌రావు, శివారెడ్డి, మాధవి, నాగభూషణం, పద్మజ, దినేష్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు..

సత్తుపల్లిరూరల్: మండలంలోని కొత్తూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ జ్ఞానసాయి మందిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండూరు సుధాకర్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ముత్తారెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, రవీంద్రారెడ్డి, కేశవరెడ్డి, బొమ్మారెడ్డి కేశవరెడ్డి, విజయ్‌బాబు, అక్కిరెడ్డి పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం


లబ్ధిదారులకు రూ.లక్ష రుణ సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్

వైరా: సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. గురువారం వైరాలోని ఎస్‌వీఎస్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ కులవృత్తుల వారికి ప్రభుత్వం అందజేస్తున్న రూ.లక్ష రుణ సదుపాయాన్ని ఆయన ఆయా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీ కుల వృత్తుల వారికి విడతల వారిగా సాయం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లలో నాణ్యతాలోపం

సత్తుపల్లిరూరల్: ఏళ్లుగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో పేదలు అద్దె ఇళ్లలో ఉంటూ అవస్థ పడుతున్నారని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు. మండలంలోని యాతాలకుంటలో ఇళ్లను గురువారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా పనులు పూర్తిచేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. అంతేకాకుండా పనులు కూడా నాణ్యత లోపంతో జరుగుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి మోహన్‌రావుతో పాటు రాంప్రసాద్, దొడ్డా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ధనుంజయ్, మధుసూదన్‌రెడ్డి, నాగేశ్వరరావు, రామకృష్ణ, రాజమ్మ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై కోతి దాడి

వైరారూరల్: మండలంలోని పూసలపాడు గ్రామంలో నబినేని సీతారత్నం అనే వృద్ధురాలిపై గురువారం కోతులు దాడి చేసి గాయపర్చాయి. దీంతో ఆమెతలకు తీవ్రగాయమై ఆరు కుట్లు పడ్డాయి. కుటుంబీకులు ఆమెను వైరా పీహెచ్‌సీలో చికిత్స చేయించారు.

కళాశాలలో 'గో గ్రీన్' కార్యక్రమం

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో గో గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులచే మొక్కలు నాటించారు. ప్రిన్సిపల్ ఉమాదేవి, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.